**GOVERNMENT DEGREE COLLEGE TEKKALI**

**FIELD VISIT**

**20/12/2023**

**Organized by Department of TELUGU**

---

**<u>Objective:</u>** To create awareness, understand and experience the importance of Culture & Tradition.



**Visited Budha Sthupa, Shalihundam**




**Visited Suryanarayana Temple, Arasavalli**



**Visited Srikurmam Temple**




**Visited Madina Darga, Nagaralapeta, Kalingapatnam**

**<u>Students Participated:</u> 05**

**<u>Outcome:</u> Students experienced and motivated by the incense of various traditions and culture.**

**GOVERNMENT DEGREE COLLEGE TEKKALI**

**FIELD VISIT**

**20/12/2023**

**Organized by Department of TELUGU**

**Faculty Participated**

| S.NO. | Name & Designation | Signature |
|---|---|---|
| 1. | Dr Y.V.Ch.Leela Padmaja | YVCh Leela Padmaja |
| 2. | Vanagala Tirumala Rao<br>Lecturer in Telugu | [signature] |
| 3. | O KOTEESWARARAO<br>Lecturer IN HISTORY | [signature] |
| 4. | K. Srinivasulu<br>Lecturer in History | [signature] |

**GOVERNMENT DEGREE COLLEGE TEKKALI**

**FIELD VISIT**

**20/12/2023**

**Organized by Department of TELUGU**

**Students Participated**

| S.No. | Name of the Students Participated | Group | Signature of the Student |
|---|---|---|---|
| 1. | S. Eliyadasu | H.P.T | S. Eliyadasu |
| 2. | J. Simhachalam | H.P.T | J. Simhachalam. |
| 3. | Y. pavan kumar | H.P.T | Y. Pavankumar |
| 4. | V. Tanuja | H.P.T. | V. Tanuja |
| 5. | Ch. hemalatha | H.P.T | Ch. hemalatha. |

2021 - 2024

పేరు : వి. తనూజ

తరగతి : 3rd బి.ఎ


గ్రూప్ : హెచ్. పి. టి

సబ్జెక్ట్ : తెలుగు

రోల్ నెంబర్ : Hall Ticket 2122003524024

# తెలుగు ప్రాజెక్టు

# శ్రీకూర్మం



అవతార పురుషుడు శ్రీమహావిష్ణువు కూర్మావతారంలో దర్శనమిస్తూ పితృకర్మల్లో దక్షిణ కాశీగా విష్ణు కాశీగా.. తీర్థాల సారంగా ప్రఖ్యాతిగాంచిన దివ్య క్షేత్రం శ్రీకూర్మం. ఇక్కడికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. క్షేత్రంలో నారద తీర్థం, సుధాగుండం, చక్రతీర్థం, మాధవ గుండం, కౌటిల్యా తీర్థం, వక్రతీర్థం నరసింహ పాతాళం, తూర్పున బంగాళాఖాతంతో 8 దిక్కుల్లో అష్టాక్షరి మంత్రపూతమైన అష్ట తీర్థాలతో అలరారుతోంది. వీటిల్లో స్నానమాచరిస్తే శారీరక అలసట, మానసిక ప్రశాంతత కలుగుతాయని, స్వామి సన్నిధిలోని శ్వేత పుష్కరిణిలో స్నానమాచరించి ఆరోగ్య సంబంధ రుగ్మతలు నయమవుతాయని అందరి విశ్వాసం. శ్రీకాకుళం జిల్లా కేంద్రానికి 15 కి.మీ దూరంలో ఈ క్షేత్రం ఉంది. నగరం నుంచి ప్రతి 30 నిమిషాలకు బస్సు, ఆటోలు ఉంటాయి.

కాశీ, గయ క్షేత్రాలలో చేసిన విధంగా పితృ దేవతలకు ఈ క్షేత్రంలో పితృ కార్యాలు నిర్వహిస్తే వారి ఆత్మకు శాంతి చేకూరుతుందని ఇక్కడికి వచ్చే వారి నమ్మకం. అదే శ్రీ కూర్మనాథ స్వామి దేవస్థానం. ఈ ఆలయం శ్రీకాకుళం నుండి 15 కి.మీ దూరంలో శ్రీకూర్మం గ్రామంలో ఉంది. సాక్షాత్తు శ్రీరు

మహావిష్ణువే ఈ ఆలయంలో కూర్మావతారం రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నాడు. భారతదేశంలో ఏ ఆలయా-ల్లో ఇదొక్కటే ఉంది. ఈ ఆలయంలో శిల్పకళా ఎంతో విశిష్టతను సంతరించుకుంది. ఈ ఆలయంలో ఇంకో విశేషం శ్రీ కూడా ఉంది. ఇక్కడి స్వామి పడమటి ముఖంగా దర్శనమి-స్తాడు. అంతే కాక ఈ ఆలయంలో మరో విశేషం ఉంది. అదేమిటంటే ప్రతి ఆలయంలో ఒక ధ్వజస్తంభం మాత్రమే ఉండు-ంది. కానీ ఈ ఆలయంలో రెండు ధ్వజ స్తంభాలు ఉన్నాయి దీనితో పాటు శ్రీరామానుజాచార్యుల, శ్రీ వరదరాజస్వామి, శ్రీ మధ్వాచార్యుల, కోదండరామస్వామి వారల ఆలయాల గలవు. 11వ శతాబ్దం కాలం నాటి శాసనాలు ఇక్కడ ఈ ఆలయ ప్రాంగణంలో లభించాయి.



బలరాముని శాపం

ఆలయంలో శ్రీకూర్మనాథుని విగ్రహం పశ్చిమాభిముఖంగా దర్శనమిస్తూ ఉంటుంది. ద్వాపర యుగంలో శ్రీకాకుళంలో ఉమారుద్ర-కోటేశ్వర లింగ ప్రతిష్ఠ చేసిన బలరాముడు శ్రీకూర్మం వచ్చాడు. అక్కడ క్షేత్రపాలకుడైన భైరవుడు అతనిని అడ్డగించాడు. దాంతో అతడు భైరవుని పై ఆగ్రహంతో అతనిని గిరగిరా తిప్పి విసిరేశాడు ఇది తెలిసిన కూర్మనాథ స్వామి బలరామునికి దర్శన భాగ్యాన్ని కలిగించాడు. అయినప్పటికీ తనకు జరిగిన అవమానంతో ఆగ్రహోగ్ర చల్లారని బలరాముడు 'కూర్మావతారం' తో ఆలయం

భూమి పై ఎక్కడా ఉండకూడదని శపించాడు.

అందువల్లే ప్రపంచంలోనే ఇది ఏకైక కూర్మనాథస్వామి ఆలయంగా విఖ్యాతి పొందింది. ఈ ఆలయానికి రెండు ధ్వజస్తంభాలు ఉండడం మరో ప్రత్యేకత. శ్రీకూర్మంలోని పుష్కరిణి అడుగు భాగం నీరుతో కలిసిన మట్టి తెల్లగా తళతళలాడుతూ ఉండడం విశేషం. ఒక సమయానికి శ్రీకృష్ణుడు గోపికలతో సహా వచ్చి ఈ పుష్కరిణిలో జలక్రీడలాడుతూ స్నానించాడట. అందువల్లే ఈ పుష్కరిణిలోని మట్టి తెల్లగా మారిందని చెబుతారు. దీనిని 'గోపీ చందనం' అని కూడా అంటారు.



శ్రీకూర్మక్షేత్రం ప్రధాన ఆకర్షణలు

→ కూర్మ, విష్ణు, పద్మ, బ్రహ్మాండ పురాణాలలో ఉంది

→ మహావిష్ణువు కూర్మావతారము రూపంలో పూజ్యమైన ప్రపంచంలో ఏకైక స్వయంభు ఆలయం (తాబేలు) అవతారం.

→ విష్ణు ప్రముఖ దశావతారాలలో 2వ అవతారం

→ విగ్రహం పశ్చిమ ముఖంగా ఉంది, రెండు ధ్వజస్తంభాలతో ప్రపంచంలో ఉన్న కొన్ని దేవాలయాలలో ఒకటి

→ అజంతా ఎల్లోరా గుహల మాదిరిగా శతాబ్దాల అరుదైన కుడ్య చిత్రాలతో ఉన్న దేవాలయాలలో ఒకటి.

→ వారణాసి (కాశీ) వెళ్లడానికి సొరంగ మార్గం ఉంది, ప్రస్తుతం దీనిని మూసివేశారు.

→ వారణాసి / పూరి (ఒడిశా) ల వలె, మరణించినవారి అంతిమ కర్మలు, మోక్ష స్నానం ఇక్కడ నిర్వహిస్తారు.

# అరసవల్లి




## ఆలయ విశేషాలు

ఈ దేవాలయం సూర్యనారాయణ స్వామి దేవాలయాలలో ప్రసిద్ధి చెందింది. ఇది అరసవల్లిలో ఉంది. ఇది శ్రీకాకుళం పట్టణానికి సుమారు ఒక కి.మీ దూరంలో ఉంది. ఉత్తరాంధ్రలో ఇది ప్రసిద్ధ దేవాలయం. ఇది భారతదేశంలో గల సూర్యదేవాలయాలలో ప్రాచీనమైంది. పద్మపురాణం ప్రకారం ప్రజల క్షేమం కోసం కశ్యప మహర్షి ఈ దేవాలయ విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు కథనాలున్నాయి. ఈ దేవాలయ నిర్మాణం కోసం ద్వాపరయుగం నాటి కథనాలు లభిస్తాయి.

## ఆలయ చరిత్ర

ఉషోదయ కిరణాలతో సమస్త జీవకోటికి నవ చైతన్యాన్ని ఉంచుతున్న ఆ సూర్యభగవానుడికి నిత్య పూజలు జరుగుతున్న ఆలయం అరసవల్లి. మహా భాస్కర క్షేత్రంగా విలసిల్లుతున్న ఈ ఆలయానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని స్థల పురాణం చెబుతోంది. ఆలయం తొలుత దేవేంద్రునిచే నిర్మితమైందని పురాణ ప్రవచనం.

శ్రీ సూర్యదేవాలయాన్ని కళింగ రాజ్య పాలకులు తూర్పు గంగరాజులలో ప్రముఖుడైన దేవేంద్ర వర్మ సా.శ 545 లో నిర్మించినట్లు తెలుస్తోంది. ఒకటో దేవేంద్రవర్మ సా.శ 648 లో సూర్యగ్రహణ సమయాన ఆదిత్య విష్ణుగర్భ. అనంతరం సా.శ 1077 - 1150 సంవత్సరాల మధ్య జీవించిన అనంతవర్మ చోడగంగ దేవ రాజు సూర్యదేవునికి, శ్రీకూర్మనాథునికి కొంత భూమి దానం

చేసినట్లు అరసవల్లిలో దొరికిన శాసనాల ద్వారా తెలుస్తోంది. అలా కాలక్రమంలో ఒడిశా ఖో గారాన్ర దేవయ ధర్మకర్తగా ఉన్న సమయంలో సారవకోట మండలం అలుదు గ్రామస్థులైన వరుదు బాట్జి దంపతులు ఆలయ వాస్తు నిర్మాణం తెల్పితేనుండా గర్భగుడిపై విమానాన్ని (గోపురం) పడగొట్టి దక్షిణాది పద్ధతిన కాకుండా ఓఢ్ర (1108 క్రీ.శ) సంప్రదాయంలో నిర్మించారు.

**విశిష్టత** ఈ దేవాలయంలో సంవత్సరానికి రెండు పర్యాయాలు సూర్య కిరణాలు ఉదయసంధ్యలో గర్భగుడిలో ఉన్న మూలవిరాట్టు పాదాలకు సోకేలా నిర్మించబడటం ఒక ప్రత్యేకత. శ్రీకాకుళం జిల్లాలోనూ ప్రసిద్ధ దేవాలయమైన ఉషా పద్మిని ఛాయా సమేత శ్రీ నారాయణ స్వామిని సూర్య కిరణాలు తాకుతాయి. అరసవల్లి దేవస్థానం ప్రాంగణం అనివెట్టి మండపం, ధ్వజస్తంభం నుంచి సుదర్శన ద్వారం మధ్యలో తొలి కిరణాలు గర్భగుడిలోకి మూలవిరాట్టు ఆదిత్యుని శిరస్సు స్పృశిస్తాయి. మామూలు రోజులతో పోలిస్తే మాఘ, వైశాఖ, కార్తీక మాసాల ఆదివారాల్లో ఈ క్షేత్రానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. అందులో ముఖ్యంగా రథసప్తమినాడు ఆ సంఖ్య లక్షల్లోకి చేరుకుంటుందనే విషయం అందరికి తెలిసిందే. అలాగ ఉత్తరాయణ, దక్షిణాయన.

**పండుగలు, ఉత్సవాలు**

**రథ సప్తమి** ఇది సూర్యనారాయణస్వామి వారి విశేష పర్వదినం

**కళ్యాణోత్సవం** ఇది చైత్ర శుద్ధ ఏకాదశి నుండి బహుళ పాడ్యమి వరకు 6 రోజులు జరుగును

**డోలోత్సవం** హోలీ పండగ రోజున సాయంత్రం కాముదహనం పండగని జరుపుతారు.

## శాలిహుండం



గార మండలం శాలిహుండం బౌద్ధుని కొండకు కేంద్ర ప్రభుత్వం ఆదర్శ స్మారకంగా ప్రత్యేక గుర్తింపును ఇచ్చింది. దేశం లో గుర్తించిన 3 స్మారకాల్లో శాలిహుండం బౌద్ధుని కొండకు స్థానం లభించడం విశేషం. ఈ కొండ ప్రసిద్ధ క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఇక్కడి కి సుమారు 6 కి.మీ దూరంలో కళింగపట్నం పంచాయతీ నగరాలపేట సమీపంలో మరో బౌద్ధ స్థూపం ఉంది. వీటిని చూసేందుకు సందర్శకులు వస్తుంటారు. ఇక్కడ భోజన, వసతి సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతానికి పర్యాటక ప్రేమికులు, ప్రకృతి సౌందర్య ఆరాధకులు, సందర్శకుల తాకిడి పెరుగుతుంది. శ్రీకాకుళం నగరం నుంచి శ్రీకూర్మం కూడలి మీదుగా, ఖాజీపేట రహదారి. బూరవల్లి మీదుగా సుమారు 18 కి.మీ ప్రయాణిస్తే ఇక్కడికి చేరుకోవచ్చు.

శాలిహుండం ప్రసిద్ధ బౌద్ధక్షేత్రం. వంశధార నది ఒడ్డున ఉన్న బౌద్ధ ఆరామాలు, శిథిలమైన దేవాలయాలతో కనువిందు చేయు ప్రకృతితోనూ అభివృద్ధి చెందగల పర్యాటక స్థలము గా పేరుగల అందమైన క్షేత్రం. శాలిహుండం వంశధారానది దక్షిణపు ఒడ్డున ఉన్న చిన్న గ్రామము. పూర్వపు రేవు పట్టణమైన కళింగపట్నానికి పడమర వైపు 5 కిలోమీటర్ల దూరంలో ఉంది. శాలిహుండంలోని శిథిలాలు చాలా మటుకు



నాలప్పాండంలో ఉన్న 20క ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం -లో డాక్టర్లు లేరు. ఇద్దరు పారామెడికల్ సిబ్బంది ఉన్నారు. సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గ్రామం నుండి 5.కి.మీ లోపు దూరంలో ఉంది. పశువైద్యశాల, సంచార వైద్య శాల గ్రామం నుండి 5 కి.మీ లోపు దూరంలో ఉన్నాయి. డిస్పెన్సరీ గ్రామం నుండి 5 నుండి 10 కి.మీ దూరంలో ఉంది సమీప సామాజిక ఆరోగ్య కేంద్రం, మాతా శిశు సంరక్షణ కేంద్రం, టి.బి వైద్యశాల గ్రామం నుండి 10 కి.మీ కంటె ఎక్కువ దూరంలో ఉన్నాయి. అలోపతి ఆసుపత్రి, ప్రత్యామ్నాయ ఔషధ ఆసుపత్రి కుటుంబ సంక్షేమ కేంద్రం గ్రామం నుండి 10 కి.మీ కంటె ఎక్కువ దూరంలో ఉన్నాయి.

నాలప్పాండంలో వ్యవసాయానికి నీటి సరఫరా కింది వనరుల ద్వారా జరుగుతోంది.

- కాలువలు : 481 హెక్టార్లు
- బావులు/ బోరు బావులు : 88 హెక్టార్లు
- నికరంగా విత్తిన భూమి : 555 హెక్టార్లు
- నీటి సౌకర్యం లేని భూమి : 10 హెక్టార్లు
- వ్యవసాయంసాగని, బంజరు భూమి : 104 హెక్టార్లు
- సాగులో లేని భూముల్లో బీడు భూములు కాకుండా 19 హెక్టార్లు
- వివిధ వనరుల నుండి సాగునీరు లభిస్తున్న భూమి: 569 హెక్టార్లు

## మదీనా దర్గా



గార మండలం కళింగపట్నం పంచాయతీ నగరాలపేట సమీపంలోని మదీనా దర్గా మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది. ఈ దర్గాను ఇతర ప్రాంతాల నుంచి ముస్లింలతో పాటు హిందువులు కూడా ఎక్కువ సందర్శిస్తుంటారు. ముఖ్యంగా శుక్ర, గురువారాల్లో ఈ సంఖ్య అధికంగా ఉంటుంది. 11వ శతాబ్దంలో మక్కా నుంచి మత ప్రచారానికి ఈ ప్రాంతానికి వచ్చిన మదీనా బాబా సముద్రం ఒడ్డున స్మశానంలో (ప్రస్తుతం దర్గా ప్రదేశం) తాటి చెట్టుపై అంగరఖా ఆరబెట్టుకునేవారనేది చారిత్రక కథనం. అందుకు నిదర్శనంగా ఇప్పటికీ దర్గా ఆవరణలో ఆ ప్రదేశంలో స్తంభానికి ఒక జెండా కనిపిస్తుంది. బాబా సమాధి తర్వాత నాయుడు అన్వరుద్దీన్ దర్గాను నిర్మించారు. బాబాకు నివేదనగా అరటిపళ్లు, అటుకులు, అంగరఖాను సమర్పిస్తారు. ఇక్కడికి చేరుకునేందుకు శ్రీకాకుళం నగరం నుంచి కళింగపట్నం వరకు రవాణా సదుపాయం ఉంది. అక్కడి నుంచి కాలినడకన వెళ్లాలి. సొంత వాహనాల్లో వచ్చే

వారు కళింగపట్నం - కొండ్రు పేట- నగరాలు మీదుగా ధర్మాకు చేరుకోవచ్చు. మత్స్యతానం మీదుగా కూడా చేరుకోవచ్చు.

బాబా గారు వీరు మొత్తం 7 మంది అవ్లియలు కళింగపట్నానికి వచ్చారు. ప్రతి సముద్రప్రాంతంలో ఒక అవతారముగా ఉంటూ ప్రచారం చేస్తు వారు సొంత ప్రాంతాలను ఎంచుకొని అక్కడే సమాధులు అయ్యారు. బాబాగారు జీవితకాలంలో ఎన్నో ~~అద్భు~~ శక్తుల అంటూ "మొక్కిన వారు ఉద్యోగాలు అవి చూపించారు. అప్పటి నుంచి జరిగినవి, జరగబోయేవి కాలజ్ఞానంలో బోధించి ఇక్కడే సమాధులయ్యారు. ఇస్లాంలో బోధించారు. ఆ కాలంలో నవాబు అన్వరుద్దీన్ బాబాలను కొల్చి దీనికి నిధులు కూడా ఇచ్చారు. మొత్తం వొల్లవలస గార మండలం 132 ఎకరాలు దీనికి రైతుల ఆక్రమంలో ఉంది. ~~ఈ~~ భూములు ప్రభుత్వం ఆక్రమించకుండా ~~ఈ~~ మసీదుకి ఇస్తే ఆ మసీదుని ఇంక మెరుగుపరచడానికి ప్రయత్నిస్తారు. జరిగినవి, జరగబోయేవి బాబాగారు తెలియజేసేవారు. అదే నమ్మకంతో ఇప్పటికి ప్రజలు వస్తున్నారు.

~~ఈ~~ బాబాగారు 14 అడుగులు ఉండేవారు. ఇక్కడికి చాలా మంది ప్రజలు వస్తుంటారు ఒరిస్సా, మధ్యప్రదేశ్ ప్రాంతాల నుండి వస్తారు. బాబాగారికి "అటుకుల ప్రసాదం' అంటే చాలా ఇష్టం ఇక్కడ ప్రాముఖ్యత ఏమిటి అంటే యునిటీ, ఎన్నో సిక్షమ్ము ఎక్కువగా ఉంటారు. బాగా ప్రసిద్ధి చెందిన దేవాలయంగా పరిగణిలోకి ఉంది.